కమనీయం..రమణీయం

- అంగరంగ వైభవంగా రాములోరి కల్యాణం
- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు
- సౌకర్యాలు కల్పించిన నిర్వాహకులు
- వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు

ములుగు జిల్లా కేంద్రంలోని పత్తిపల్లి రోడ్డులో గల రామాలయంలో హాజరైన భక్తులు, గొల్లవాడలో మంగళసూత్రం చూపిస్తున్న అర్చకుడు



కాటారం/భూపాలపల్లి రూరల్/రేగొండ/గణపురం/ టేకుమట్ల/మహదేవపూర్(కాళేశ్వరం)/కృష్ణ కాలనీ/ మొగుళ్లపల్లి/మల్హార్ / ములుగురూరల్/ వెంకటాపురం(నూగూరు)/ వాజేడు/ఏటూరునాగారం/వెంకటాపూర్/ మంగపేట/ గోవిందరావుపేట /తాడ్వాయి/కన్నాయిగూడెం, ఏప్రిల్ 6 : ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ఆదివారం శ్రీ సీతారామచంద్రస్వామి వారి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉత్సవమూర్తులకు ఆయా ఆలయాల అర్చకులు కల్యాణ తంతు నిర్వహించారు. మంగళవాయిద్యాలతో వేద పండితులు కల్యాణ మహోత్సవం నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కల్యాణ వేడుకలను కనులారా చూసి తరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించారు. రాత్రి ఉత్సవ మూర్తులను రథాలపై గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు బిందెలతో నీళ్లు పోసి మొక్కులు చెల్లించారు. కాటారం మండలంలోని ధన్వాడ దత్తాత్రేయ స్వామి ఆలయం వద్ద నిర్వహించిన సీతారాముల కల్యాణ మహోత్సవంలో ఐటీ, పరిశ్రమలశాఖ, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. సోదరుడు దుద్దిళ్ల శ్రీనుబాబు, కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. తెలంగాణలో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. వేదపండితులు సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. ఆలయ కమిటీ ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మంజూర్ నగర్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో నిర్వహించిన సీతారాముల కల్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథులుగా భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ మాజీ చైర్‌పర్సన్, భూపాలపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి హాజరై పూజలు చేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దంపతులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున భూపాలపల్లి పట్టణంలోని భక్తులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు స్థానికులు పాల్గొన్నారు.

భూపాలపల్లి పట్టణంలోని సుభాష్‌కాలనీ శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో భూపాలపల్లి సింగరేణి జీఎం రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రీసీతారామచంద్ర స్వామి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరయ్యారు. స్వామి కల్యాణానికి నూతన వస్త్రాలు అందజేశారు. ఆలయంలో రూ.20లక్షల సీడీపీ నిధులతో నిర్మించిన కల్చరల్ హాల్‌ను ప్రారంభించారు. వేడుకల్లో భూపాలపల్లి మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు. రేగొండ, గోరికొత్తపల్లి మండలంలో కల్యాణ వేడుకలు జరిగాయి. రేగొండ మండలంలోని రావులపల్లె, రూపిరెడ్డిపల్లె గ్రామాల్లో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొన్నారు. అలాగే, గణపురం మండలం బుద్దారంలోని శ్రీ పర్వతవర్ధిని దేవాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు–పద్మ దంపతులు కల్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. టేకుమట్ల మండలకేంద్రంతోపాటు వెలిశాల, గర్మిళ్లపల్లి, బూర్నపల్లి, రామకృష్ణాపూర్(టీ), అంకుషాపూర్, దుబ్యాలలో కల్యాణ వేడుకలు ఘనంగా జరిగాయి. మహదేవపూర్(కాళేశ్వరం) మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరిగాయి. కాళేశ్వరంలో సీతారామచంద్ర స్వామి ఆలయం, మండల కేంద్రంలోని రామాలయంతోపాటు మండలంలోని ఆలయాల్లో రాములోరి కల్యాణ వేడుకలు కనుల పండువగా నిర్వహించారు. మహదేవపూర్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భక్తుల కోసం చలివేంద్రం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఈవో మహేశ్, ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, అర్చకులు ఆరుట్ల రామాచార్యులు, తిరునగరి నవీన్‌చార్యులు, ఎస్సై పవన్‌కుమార్, భక్తులు పాల్గొన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని శ్రీభక్తాంజనేయస్వామి దేవాలయం, వేషాలపల్లిలోని హనుమాన్ దేవాలయం, కారల్ మార్క్స్ కాలనీలోని శివాలయంలో శ్రీ సీతారాముల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని సాంబమూర్తి దేవాలయంలో అర్చకుడు బైరవ బట్ల వెంకటేశ్వర శర్మ కల్యాణం నిర్వహించారు. భక్తులు పెద్దెత్తున పాల్గొన్నారు. మల్హార్ మండలంలో తాడిచర్ల వెంకటేశ్వర దేవలయం, గాధంపల్లి హన్‌మన్ దేవలయంలో, ఎడ్లపల్లి గ్రామంలో షిరిడి సాయిబాబా ఆలయంలో కల్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ములుగు జిల్లా కేంద్రంలోని శ్రీ రామాలయం, సీతారామంజనేయస్వామి దేవాలయంతోపాటు జంగాలపల్లిలోని రామస్వామి గుట్ట వద్ద, మహ్మద్ గౌస్‌పల్లిలో హనుమాన్ ఆలయం, మల్లంపల్లిలోని రామాలయం గ్రామాలతోపాటు పలు గ్రామాల్లో సీతారాముల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. జంగాలపల్లి రామస్వామి గుట్టపై జరిగిన వేడుకల్లో డీఎస్పీ రవీందర్, సీఐ శంకర్, ఎస్సై వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు. వెంకటాపురం(నూగూరు) మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల సమీపంలోని రెవెన్యూ క్వార్టర్స్ ఆవరణలో సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. మండలకేంద్రంలోని అప్పాలవారి వీధి, గొల్లగూడెం, పాత్రాపురం, సూరవీడు, ఎదిర, మరికాల, బర్లగూడెం, అలుబాక, రామచంద్రాపురం, గ్రామాల్లో సైతం వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాజేడు మండలకేంద్రంతోపాటు మండలంలోని చీకుపల్లి, మొరుమురు, జగన్నాథపురం, పెద్ద గొల్లగూడెం, ధర్మవరం, పేరూరు, చంద్రుపట్ల తదితర గ్రామాల్లో కల్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చీకుపల్లి రామాలయంలో బీఆర్ఎస్ నాయకులు బోదెబోయిన బుచ్చయ్య దంపతులు కల్యాణవేడుకల్లో పాల్గొన్నారు. వేదపండితులు సౌమిత్రి వేణుగోపాలచార్యుల కల్యాణ వేడుకలు నిర్వహించారు.

ఏటూరునాగారం మండల కేంద్రంలోని రామాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ అలువాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు నాగేశ్వర్‌రావుశర్మతోపాటు పండితులు యల్లా ప్రగడ మణికంఠశర్మ, ప్రసన్న, ముక్కామల వెంకటనారాయణ శర్మ, రాధాకృష్ణ శర్మల వేద మంత్రాలతో కల్యాణం జరిపించారు. వందలాది మంది భక్తులు తరలి వచ్చి తిలకించారు. ఏటూరునాగారంలో నిర్వహించిన వేడుకల్లో ఏఎస్పీ శివం ఉపాధ్యాయ దంపతులు, అడిషనల్ కలెక్టర్ నూతి మధు సూదన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీ నర్సింహారావు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. వేడుకల్లో సీఐ శ్రీనివాస్, ఎస్సై తాజుద్దిన్, ఆలయ కమిటీ చైర్మన్ అలువాల శ్రీనివాస్, కార్యదర్శి కత్తెర శ్రీనివాస్, దీనబాంధవ స్వామి పాల్గొన్నారు.

వెంకటాపూర్ మండల కేంద్రంలోని సీతారామాంజనేయస్వామి ఆలయంలో అర్చకులు ముడుంబా రఘునాథాచార్యులు, ఆలయ చైర్మన్ నరెడ్ల భాస్కర్ ఆధ్వర్యంలో, పాలంపేట గ్రామంలోని ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో వేదపండితులు డింగరి పురుషోత్తమాచార్యులు, ఆలయ చైర్మన్ కొంక జనార్దన్ ఆధ్వర్యంలో, నల్లగుంట గ్రామంలోని సీతారామ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో చైర్మన్ మండల మధుకర్‌రెడ్డి, అర్చకులు వంశీకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో కల్యాణం నిర్వహించారు. మండల కేంద్రంలో కల్యాణంలో ఎస్సై సతీష్ దంపతులు పాల్గొన్నారు. మంగపేట మండలంలోని కమలాపురం, బోరునర్సాపురం, కొత్తపేట, తిమ్మంపేట, రాజుపేట, మల్లూరు తదితర గ్రామాల్లో సీతారాముల కల్యాణ వేడుకలు జరుపుకున్నారు. గోవిందరావుపేట మండలంలోని ఆయా గ్రామాల్లో శ్రీరామ నవమి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. గోవిందరావుపేట, చల్వాయి, పస్రా, దుంపిల్లగూడెంలో ఆయా ఆలయ కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో రాములోరి పెళ్లి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

తాడ్వాయి మండలకేంద్రంలోని ఇంద్రానగర్‌లో, నర్సింగాపురం, కాటాపురం, నార్లాపురం గ్రామాల్లో సీతారాముల కల్యాణం నిర్వహించారు. ఇందిరాగనర్‌లో బీఆర్ఎస్ గ్రామకమిటీ అధ్యక్షుడు తుమ్మల రాజేందర్ ఆధ్వర్యంలో, తాడ్వాయిలో పోలుదాసరి రాజేందర్, నర్సింగాపురంలో పిట్టల సారయ్య, బయ్య కుమారస్వామి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కన్నాయిగూడెం మండలంలోని గూర్రేవుల, ముప్పనపల్లి, లక్ష్మీపురం, బుట్టాయిగూడెం, సింగారం, తుపాకులగూడెంలో ఆదివారం సీతారాముల కల్యాణ వేడుకలను నిర్వాహకులు అంగరంగా వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కృష్ణకాలనీ : వేషాలపల్లిలో వేడుకల్లో పాల్గొన్న భక్తులు

గోవిందరావుపేట దుంపిల్లగూడెంలో ..

కాటారం : ధన్వాడ ఆలయంలో మంత్రి శ్రీధర్‌బాబు

భూపాలపల్లిలో వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర దంపతులు

భూపాలపల్లిలో కల్యాణానికి కలశం తీసుకెళ్తున్న ఎమ్మెల్యే జీఎస్ఆర్

ఏటూరునాగారం : వేడుకల్లో పాల్గొన్న ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహారావు

కాషాయ జెండాలను పంపిణీ చేస్తున్న జై హిందూ సమితి నాయకులు

జిల్లా కేంద్రంలో కాషాయ జెండాల పంపిణీ

కృష్ణ కాలనీ, ఏప్రిల్ 6 : జై హిందూ సమితి ఆధ్వర్యంలో ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కాషాయం జెండాలు పంపిణీ చేశారు. జిల్లా కేంద్రంలోని హనుమాన్ దేవస్థానం నుంచి సుభాష్‌కాలనీ రామాలయం వరకు భారీ ర్యాలీ తీస్తూ కాషాయం జెండాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జై హిందూ సమితి నాయకులు కారుపాకల చందు, సాయి లక్ష్మి, సత్యనారాయణ, ఆకుల అనిల్, వావిలాల ప్రశాంత్, కుమార్, మంథని రాధాకృష్ణ బండారి దేవేందర్, కనివేని రవీందర్ పాల్గొన్నారు.

రామప్ప శిల్పాలను తిలకిస్తున్న విద్యార్థులు

రామప్పలో పర్యాటకుల సందడి

వెంకటాపూర్, ఏప్రిల్ 6 : మండలంలోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయం ఆదివారం విద్యార్థులు, భక్తులు, పర్యాటకులతో కోలాహలంగా మారింది. వేల సంఖ్యలో పర్యాటకులు, భక్తులు సందర్శించారు. ఆలయ చరిత్రను టూరిజం గైడ్స్ ద్వారా తెలుసుకొని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం రామప్ప చెరువులో బోటింగ్ చేశారు

చెక్కు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

మహాముత్తారం, ఏప్రిల్ 6 : మండలంలోని మాదారం గ్రామపంచాయతీకి చెందిన పంతకాని చిన్న సారయ్య తండ్రి పోచయ్యకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు సీఎం రిలీఫ్ ఫండు చెక్కు అందజేశారు. ఆదివారం ఆయన స్వగ్రామానికి వెళ్లిన బీఆర్ఎస్ నాయకుడు తెలంగాణ వెంకటేశ్వర్లు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధితుడు పోచయ్యకు అందజేశారు. కార్యక్రమంలో కొర్లకుంట సింగిల్ విండో డైరెక్టర్ మహమ్మద్ అల్లాఉద్దీన్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొబ్బిలి వెంకటయ్య పాల్గొన్నారు.

అడవి పందుల దాడిలో ఇద్దరికి గాయాలు

చికిత్స పొందుతున్న నాగరాజు

కృష్ణ కాలనీ, ఏప్రిల్ 6 : అడవి పందుల దాడిలో భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కాశీంపల్లికి చెందిన ఇద్దరు డ్రైవర్లకు తీవ్ర గాయాలైన ఘటన ఆదివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు, కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కాశింపల్లికి చెందిన కర్నే నాగరాజు, గుమ్మడి రాజేందర్ మల్హార్ మండలంలోని తాడిచెర్ల ఓసీ ప్రాజెక్టులో వోల్వో డ్రైవర్లుగా పనిచేస్తున్నారు. వీరిరువురు ప్రతి రోజు విధులకు తాడిచెర్ల, కాశీంపల్లికి మధ్య ఉన్న అడవిలో నుంచి వెళ్తూ, వస్తూ ఉంటారు. రోజువారీ వృత్తిలో భాగంగానే శనివారం రాత్రి సమయంలో డ్యూటీకి తమ బైక్‌పై వెళ్తుండగా అడవి పందులు ఒక్కసారిగా వచ్చి టూవీలర్‌ను అడ్డుకొని నాగరాజు, రాజేందర్‌లపై దాడి చేశాయి. దీంతో వారు తీవ్రంగా గాయపడడంతోపాటు కాళ్లు విరిగాయి. గాయపడిన వారు ఫోను ద్వారా కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వెంటనే వారు ఘటనా స్థలానికి చేరుకుని జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రికి తరలించారు. అక్కడ వారు చికిత్స పొందుతున్నారు.

స్నేహితురాలి కుమారుడికి ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందిస్తున్న మిత్రులు

మొగుళ్లపల్లి, ఏప్రిల్ 6 : తమతో చదువుకున్న స్నేహితురాలు కుమారుడు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతూ వైద్య ఖర్చులకు ఇబ్బందులు పడుతుండగా మిత్ర బృందం ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచింది. మండల కేంద్రం శివారు పెద్ద వాగు బ్రిడ్జి వద్ద ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన మోత్కురి మౌనిక కుమారుడు మణిదీప్ తీవ్రగాయాలు కాగా హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో వైద్యం చేయించారు. విషయం తెలుసుకున్న 2007–2008 పదో తరగతి పూర్వ విద్యార్థులు తిప్పారపు సురేందర్, తిప్పారపు కిరణ్, చాట్ల నరేశ్, రంపీసా రాజేందర్, బత్తిని రాజు, శ్రీను, రాజు, ప్రశాంత్, లలిత, రోజా, నాగరాణి, అరుణ, హారిక రూ.45వేల ఆర్థిక సాయం అందజేసి ధైర్యం చెప్పారు.

వాహన తనిఖీలు చేస్తున్న ఎస్సై సతీశ్

ముమ్మరంగా వాహన తనిఖీలు

సరైన పత్రాలు లేని వారికి జరిమానా విధింపు

వెంకటాపూర్, ఏప్రిల్ 6 : మండలంలోని లక్ష్మీదేవిపేట–నల్లగుంట గ్రామాల మధ్యలో ఎస్సై జక్కుల సతీశ్ ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలు ముమ్మరంగా చేపట్టారు. ఈ సందర్భంగా వాహన దారుల పత్రాలు తనిఖీ చేసి సరైన పత్రాలు లేనివారికి జరిమానాలు విధించారు. అనంతరం ఎస్సై మాట్లడుతూ వాహనదారులు తప్పకుండా హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించి వాహనాలను నడపాలన్నారు. మద్యం సేవించి, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని సూచించారు. కార్యక్రమంలో సివిల్, టీఎస్ఎస్పీ పోలీసులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకో.. నేను చూసుకుంటా?

మహాముత్తారం, ఏప్రిల్ 6 : తెలంగాణ ప్రభుత్వం నూతనంగా నిరుద్యోగుల కోసం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంపై గ్రామాల్లో కొందరు కాంగ్రెస్ నాయకులు తిరుగుతూ యువతను బురిడీ కొట్టించే ప్రయత్నాలు చేస్తున్నారనే ప్రచారం మండలంలో జరుగుతుంది. మండలంలో 24 గ్రామ పంచాయతీలు ఉండగా ఇప్పటివరకు 700పైనే దరఖాస్తులు వచ్చాయి. ఏప్రిల్ 14న గడువు ముగుస్తుండగా గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు స్థానిక ఎలక్షన్లలో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, అయ్యేందుకు ఇంటింటికీ తిరుగుతున్నారు. రాజీవ్ యువ వికాసంకు దరఖాస్తు చేసుకోవాలని, అంతా తామే చూసుకుంటామని, ఇందుకు కొంత ఖర్చు అవుతుందని యువతను బురిడీ కొట్టించే ప్రయత్నాలు చేస్తున్నారు. కాగా, యువత వారి మాయమాటలతో మోసపోవద్దని పలువురు హెచ్చరిస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, MOHAMMED ZIYA UR RAHAMAN (Old Name) H.No. 1-6-165, Bapuji Nagar, Kazipet, Mandal & Dist. Hanumakonda-506003 T.G, have Changed my name from MOHAMMED ZIYA UR RAHAMAN TO MOHAMMED ZIYAUDDIN (New Name) S/o MOHAMMED KHAJA MOINUDDIN. for all purposes.
NTW-6580

PLOT FOR SALE

వరంగల్ హైవే రఘునాథపల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.
NT-329891

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

భూ నిర్వాసితులను ఆదుకోవాలని వినతి

గణపురం, ఏప్రిల్ 6 : కేటీపీపీలో భూములు కోల్పోయిన కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు ఆదివారం వినతిపత్రం అందజేశారు. 2006లో కేటీపీపీ నిర్మాణం కోసం తమ విలువైన భూములు కోల్పోయి 2016లో సొసైటీని ఏర్పాటు చేశామన్నారు. దశల వారీగా భూనిర్వాసితులకు శాశ్వత ఉద్యోగాలు కల్పించాలని కోరామన్నారు. విద్యార్హతలకు అనుగుణంగా 2016 సంవత్సరం డిసెంబర్ నెలలో తమను కాంట్రాక్టు లేబర్‌గా తీసుకున్నారన్నారు. అప్పటి నుంచి కాంట్రాక్టు కార్మికులుగా విధులు నిర్వర్తిస్తున్నామన్నారు. తమ విద్యార్హతలకు అనుగుణంగా తమకు పరీక్షలు నిర్వహించి శాశ్వత ఉద్యోగాలు ఇప్పించాలని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు.

పాలకమండలి ప్రమాణ స్వీకారం

మహాముత్తారం, ఏప్రిల్ 6 : మండలంలోని బోర్లగూడెంలో ఆదివారం బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మాణం కోసం పాలకమండలిని ఎన్నుకున్నారు. అనంతరం వారు ప్రమాణ స్వీకారం చేశారు. దీనికి గౌరవ అధ్యక్షుడిగా హట్కర్ శ్రీరామ్‌నాయక్, చైర్మన్‌గా అజ్మీరా పూల్‌సింగ్, ఉపాధ్యక్షుడిగా రాజునాయక్, కార్యదర్శులుగా అజ్మీరా ధరమ్‌సింగ్, జరుపుల విజయ్, బికోజి నాయక్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

వాహనాల వివరాలు అందించాలి

ఏటూరునాగారం, ఏప్రిల్ 6 : స్థానిక అటవీశాఖ చెక్ పోస్టు వద్ద ఫాస్టాగ్ మినహాయింపు కోసం వ్యక్తి గత వాహనాల వివరాలు ఇవ్వాలని సౌత్ రేంజ్ అధికారి అబ్దుల్ రెహమాన్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఎవరైనా మండలానికి చెందిన వారు కార్లు, జీపులు కలిగి ఉంటే వారి వాహనాల ఆర్‌సీ, ఆధార్‌కార్డులను సోమవారం సాయంత్రంలోగా కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. ఫాస్టాగ్ వద్ద చార్జీలు వసూలు చేయకుండా మినహాయింపు కోసం వివరాలు ఇవ్వాలన్నారు. ఈ అవకాశాన్ని వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

లక్ష కిలోమీటర్ల రథయాత్రను విజయవంతం చేయాలి

ఏటూరునాగారం, ఏప్రిల్ 6 : అదిలాబాద్ జిల్లాలో ఈనెల 14న విశారదన్ మహరాజ్ ప్రారంభించే లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్రను విజయవంతం చేయాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ తరుణ్, జిల్లా నాయకుడు నెగరకంటి సురేశ్ కోరారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ మేరకు రథయాత్రకు సంబంధించి కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో శరణ్, గణపతి, జగన్, చిరంజీవి, వెంకటేశ్, సాయికుమార్, కిశోర్, ఆనంద్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్ అందిస్తున్న సొసైటీ సభ్యులు

రైతు కుటుంబానికి ఆర్థిక సాయం

కాటారం, ఏప్రిల్ 6 : గత కొన్ని రోజుల క్రితం మండలకేంద్రంలో ఆత్మహత్యకు పాల్పడ్డ కౌలు రైతు బొడ్డు సంజీవ్ కుటుంబానికి రూరల్ డెవలప్‌మెంట్ సర్వీసు సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్థిక సాయం అందించారు. పంట దిగుబడి సరిగా రాక అప్పుల బాధతో ఆత్మహత్యకు పాల్పడగా రైతు స్వరాజ్య వేదిక జిల్లా కన్వీనర్ కర్ణాటకపు సమ్మయ్య పరామర్శించారు. కుటుంబ స్థితిగతులను అడిగి తెలుసుకొని రూరల్ డెవలప్‌మెంట్ సర్వీసు సొసైటీ ద్వారా రూ.40వేల ఆర్థిక సాయం చేశారు. సంజీవ్ కుటుంబసభ్యులకు కుట్టుమిషన్ అందించడంతోపాటు సొసైటీ సాయంతో ఏర్పాటు చేసిన కిరాణా దుకాణాన్ని సమ్మయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ రైతుల ఆత్మహత్యలు ఆగాలంటే పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంతోపాటు స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో స్వరాజ్య వేదిక రాష్ట్ర నాయకులు కొండల్ రెడ్డి, ఐలయ్య, జిల్లా వలంటీర్ సంజీవ్ పాల్గొన్నారు.

బదిలీల ప్రక్రియ నిలిపేయాలని మంత్రికి వినతి

కాటారం, ఏప్రిల్ 6 : కాటారం సబ్ డివిజన్‌లో పంచాయతీ కార్యదర్శుల బదిలీల ప్రక్రియ నిలిపివేయాలని డివిజన్ పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు ఆదివారం ధన్వాడలో మంత్రి శ్రీధర్‌బాబును కలిసి వినతి పత్రం అందించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో నియోజకవర్గాల వారీగా పంచాయతీ కార్యదర్శుల బదిలీల ప్రక్రియ చేపడుతున్నారని పేర్కొన్నారు. గత రెండేళ్ల నుంచి పంచాయతీలకు రావాల్సిన నిధుల కొరతతో గ్రామ పంచాయతీల కార్యక్రమాలు, నిర్వహణ, అభివృద్ధి కోసం కార్యదర్శులు రూ.2నుంచి రూ.5 లక్షల వరకు సొంతంగా అప్పు చేసి ఖర్చు చేశారని తెలిపారు. ప్రస్తుతం చేపడుతున్న బదిలీలతో కార్యదర్శులతోపాటు గ్రామాల్లో పనులు ప్రభావితం అయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో మంథని నియోజకవర్గ పరిధిలోని కాటారం సబ్‌డివిజన్‌లో బదిలీలు నిలిపేసేలా చూడాలని కోరారు. ఇందుకు మంత్రి శ్రీధర్‌బాబు సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

ఘనంగా బీటీ రణదివే వర్ధంతి

ములుగు రూరల్ : నివాళులర్పిస్తున్న సీఐటీయూ నాయకులు

కృష్ణ కాలనీ, ఏప్రిల్ 6 : జిల్లా కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో ఆదివారం సీఐటీయూ ఆల్ ఇండియా వ్యవస్థాపక అధ్యక్షుడు బీటీ రణదివే వర్ధంతి భూపాల్‌పల్లి సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నూరి రమేశ్ ముఖ్యఅతిథిగా హాజరై రణదీవే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆకుదారి రమేశ్, సీఐటీయూ నాయకులు వెలిశెట్టి రాజయ్య, గడప శేఖర్, రవికుమార్, రాజేందర్, రవికుమార్, విజయలక్ష్మి, మహేందర్‌తోపాటు జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ములుగులో..

ములుగురూరల్ : బీటీ రణదివే 35వ వర్ధంతిని సీఐటీయూ ఆధ్వర్యంలో ములుగులో నిర్వహించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆశవర్కర్స్ యూనియర్ రాష్ట్ర కార్యదర్శి ఆర్ నీలాదేవి, సీఐటీయూ నాయకులు సద్దాంహుస్సేన్, నార